# రహదారుల అభివృద్ధిపై కూటమి దృష్టి

**కంకిపాడు జనవరి24,ప్రభాతవార్త :** కంకిపాడు మండలం కంకిపాడు గ్రామంలో మౌలిక సదుపాయాల ఏర్పాటులో ప్రధానంగా ఉన్న సమస్యలపై అధికారులు,ప్రజాప్రతినిధులతో చర్చించిన తరువాత ఎమ్మెల్యే బోడేప్రసాద్ ప్రణాళికా బద్దంగా అన్ని అభివృద్ధి కార్యక్రమాలే పూర్తి చేస్తానని ప్రభుత్వం ముఖ్యమంత్రి నారాచంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో సంక్షేమం అభివృద్ధి అందంచడంతోపాటు గ్రామాలలో రోడ్లు,డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు రాష్ట్రంలో అమరావతి పోలవరం ప్రాజెక్టులు నిర్మాణంతో యువతకు భవిష్యత్తు,



తెలిపారు.శనివారం కంకిపాడులో 28లక్షల రూపాయలతో గొడవర్రు నుండి కంకిపాడు ప్రధాన రహదారి మరమ్మత్తు పనులు అప్రోచ్ రోడ్డుకు డ్రెయిన్‌తో కలిపి అభివృద్ధి చేసేలా ఎమ్మెల్యే శంఖుస్థాపన చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ఆదాయవనరులు అభివృద్ధి చేస్తుంటే మాజీముఖ్యమంత్రి పెట్టుబడులు రానీయకుండా అడ్డుపడుతున్నారని అసత్య ప్రచారాలతో ప్రజలను ఏమారుస్తున్నారని ఎద్దేవా చేసారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# విమర్శనాత్మకమైన ఆలోచనతోనే విజయం

**పెనమలూరు జనవరి24,ప్రభాతవార్త :** విద్యార్థులు జ్ఞానాన్ని పంచుకోవడానికి,పరిశోధన ఫలితాలను ప్రదర్శించడానికి,వినూత్న ఆలోచనలను ప్రతిపాదించడానికి ఒక ముఖ్యమైనవేదిక రీసెర్చ్ కాంక్లేవ్2026 అని సిద్దార్థ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ పి.వెంకటేశ్వరరావు అన్నారు.రెండురోజులు సాంకేతిక పరిశోధన జాతీయసదస్సు నేటితో ముగియడంతో పాల్గొని విజేతలుగా నిలిచిన




విద్యార్థులకు,ప్రథమంగా నిలిచిన ప్రాజెక్టు నమూనాలకు నగదును,అవార్డులను సర్టిఫికెట్‌లను బహుమతులను ప్రధానం చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి తాను ఎంచుకున్న లక్ష్యం పట్ల విమర్శనాత్మకమైన ధోరణితో పనిచేస్తే విజయం వారిని వరిస్తుందని సూచించారు.విద్యార్థుల్లో సృజనాత్మకత,విమర్శనాత్మకమైన ఆలోచన ఆవిష్కరణలను పెంపొందించడంలో ఎంత ముఖ్యమో ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రోవైస్ ఛాన్స్‌లర్ ఏ.వి.రత్నప్రసాదు,డీన్ ఎం.సునీత,వెంకటరావు,రాజేశ్వరరావు,శ్రీనివాసరావు,న్యానిర్ణేతలు,అధ్యాపక సమన్వయకర్తలు,భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి రోడ్లన్నీ సిసిరోడ్లుగా అభివృద్ధి చేస్తారు

## ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్

**ఎ కొండూరు, జనవరి 24, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలోని వివిధ మండలాల్లోని అంతర్గత మట్టిరోడ్లన్నీ దశల వారీగా సిసి - సిమెంట్ రోడ్లుగా రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని శ్రేణులు నాయకుల హర్షాతిరేకాల మధ్య ఎమ్మెల్యే శ్రీనివాసరావు చీఫ్‌గెస్ట్ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే అధికారులకు, కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఒంటేరు రామారావు, దాసరి నాని



తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో ట్యాంక్ బజార్‌లో నూతనంగా నిర్మించే రూ.25లక్షల వ్యయంతో సిసి రోడ్డును టిడిపి సీనియర్ లీడర్ గడ్డి కృష్ణారెడ్డి రోజారాణి దంపతుల ఆధ్వర్యంలో పార్టీ టి.గోపాలరావు, కె.శ్రీనివాసరావు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేకల రామారావు (జాన్) జంగా కిషోర్ కుమార్, టిడిపి గిరిజన నాయకుడు బి.గోపిరాజు, ఎంపిడివో బి.శ్రీనివాసరావు, స్థానిక టిడిపి శ్రేణులు, నాయకులు కార్యకర్తలు అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌పి జమలాపురం వెల్వడం మేజర్ కాల్వలపై జంగిల్ క్లియరెన్స్ పనులు ముమ్మరం

## ఓంఅండ్ఎం సబ్ డివిజన్ డిఈఈ విజయలక్ష్మి

**ఎ కొండూరు, జనవరి 24, ప్రభాతవార్త :** నాగార్జున సాగర్ నూజివీడు బ్రాంచ్ కెనాల్ పరిధిలోని జమలాపురం మేజర్ కాల్వ మైలవరం బ్రాంచ్ కెనాల్ వెల్వడం మేజర్ కాల్వలపై డిఈఈ కె.విజయలక్ష్మి శనివారం పరిశీలించారు. ఈ జమలాపురం మేజర్ కాల్వ 30 కి.మీ శాంక్షన్ అయిన్ 15 కి.మీ. జంగిల్ క్లియరెన్స్ పనుల్లో 7 కి.మీ పనులు పూర్తి చేసినట్లు



ఆపరేషన్ అండ్ మెయిన్‌టెనెన్స్ (ఓ అండ్ ఎం) కింద జంగిల్ క్లియరెన్స్ పనులు డిస్ట్రిబ్యూటరీ కమిటీ (డి.సి) ఛైర్మన్‌ల ఆధ్వర్యంలో ముమ్మరంగా సాగుతున్నాయి. జమలాపురం మేజర్ కాల్వపై 0 కిమీ శ్రీరాంపురం నుండి రూ.30లక్షలతో జరుగుతున్న పనులకు విసన్నపేట సబ్ డివిజన్ మత్రియా తండా వద్ద డిఈఈ విజయలక్ష్మి శనివారం మీడియాకు తెలిపారు. లస్కర్లు పాల్గొన్నారు. అలాగే వెల్వడం మేజర్ కాల్వపై డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ ఆధ్వర్యంలో పనులు లస్కర్ నబీ సాహెబ్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**తిరువూరు, జనవరి 24, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణంలోని జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్లో ప్రేరణ "స్ఫూర్తి" భవితకు భరోసా టెక్స్ట్ పుస్తకాలను పదవ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పంపిణీ చేశారు. రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మీ జీవితంలో అత్యంత కీలకమని, పదవ తరగతి అనేది మీ భవిష్యత్తుకు బలమైన పునాది వేసే ముఖ్యమైన మెట్టు, చదవే ధ్యాసగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విజయం సాధించండి అని విద్యార్థులకు సూచనచేశారు.



# విజయవాడ వార్త



## ఎవరైనా గంజాయి తీసుకున్నా,అమ్మినా

# జైలుకు పంపిస్తాం

## సిపి రాజశేఖరబాబు

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 24,ప్రభాతవార్త :** ఎవరైనా గంజాయి తీసుకున్నా,అమ్మినా జైలుకు పంపిస్తామని సిపి రాజశేఖరబాబు స్పష్టం చేశారు.శనివారం 'నో టు డ్రగ్స్' వాక్‌థాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈగల్ టీం ,ఆస్టర్ రమేష్ అధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రవాభాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ర్యాలీని నిర్వహించారు. బందరు రోడ్డు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి బెంజి సర్కిల్ వరకు 'నో టు డ్రగ్స్' వాక్‌థాన్ సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం నుండి డ్రగ్స్ మీద తిరుగుబాటు జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే ఈగల్ టీంను ప్రవేశపెట్టామన్నారు. ఎన్టీఆర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో మొత్తం మీద 22 మందిపై పిఐటి,ఎన్‌డిపిఎస్ యాక్ట్ కేసులు నమోదు చేసి జైలుకు పంపించామని పేర్కొన్నారు. ఎన్‌డిపిఎస్ చట్టం చాలా ప్రమాదకరమైందని,ఒక్కసారి చిక్కుకుంటే లైఫ్ లాంగ్ బయటకు రాలేరన్నారు.సమాజంలో మరింత చైతన్యం కల్పించడానికి డ్రగ్స్‌పై దండయాత్ర అనే నినాదంతో 27వ తేదీన సైకిల్ ర్యాలీ చేబట్టబోతున్నామని పేర్కొన్నారు.



# నేడు రథ సప్తమి సందర్భంగా టిటిడి దేవస్థానంలో ప్రత్యేక కార్యక్రమాలు

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 24,ప్రభాతవార్త:** నేడు రథసప్తమి సందర్భంగా పున్నమి తోటలోని టిటిడి దేవస్థానంలో ఉదయం 6.30కు 'తిరుచ్చి వాహనంపై' స్వామి వారు ఆలయం చుట్టూ వృత్తాకారంలో ప్రదక్షిణ చేయనున్నట్లు ఆలయ ఇనస్పెక్టర్ లలితా రమాదేవి పేర్కొన్నారు. అనంతరం స్వామి వారి దర్శనం,తీర్థ ప్రసాద వినియోగం జరుగుందని, భక్తులు యావన్మంది ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని గోవింద సేవా సమితి సభ్యులు పడవల ఏడుకొండలు,విజయకుమార్,ప్రసాద్,ప్రసాద్‌రెడ్డి తదితర భక్తులు పేర్కొన్నారు.

# జాతీయ బాలిక దినోత్సవాలు

**తిరువూరు, జనవరి 24, ప్రభాతవార్త :** తిరువూరు నగర పంచాయతీ శాంతినగర్ ఏరియాలో ప్రైమరీ స్కూల్ నందు జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని శనివారం ప్రధానోపాధ్యాయులు



స్వర్ణ కుమారి అధ్యక్షతన విద్యార్థిని విద్యార్థులకు బాలికల ప్రాముఖ్యతను వివరిస్తూ బాలికలకు పుట్టుకనిచ్చి, సంరక్షి ంచాలని, ఎదగనివ్వాలని చదువుకోనివ్వాలని వారి ఆరోగ్యం పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను స్వర్ణ వార్డ్ మహిళా పోలీస్ విజయలక్ష్మి ్మ వివరించారు. కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ రమేష్, మాధవి, మల్లిక అంగన్వాడి టీచర్ సుశీల విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

**గంపలగూడెం, జనవరి 24, ప్రభాతవార్త:** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యంత ఇవ్వాలని ఎంపీడీవో సరస్వతి అన్నారు. మండలంలోని పెదకొమిర గ్రామ పంచాయతీ కార్యాలయంలో "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర " జీరో గ్యాప్ శానిటేషన్ కార్యక్రమంలో భాగంగా బహిరంగ పరిసరాల పరిశుభ్రత బహిరంగ మలవిసర్జన అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



ఈ సందర్భంగా మరుగుదొడ్డి వాడకంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజకుమారి, ఎంపీడీవో సరస్వతి, సిడిపిఓ కృష్ణకుమారి, పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ సూపర్ వైజర్ గౌస్య బేగం, కస్తూర్బా గాంధీ గర్ల్స్ హైస్కూల్ బాలికలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ నగరంగా విజయవాడ ఎప్పుడూ ముందుండాలి : ఎంపి కేశినేని చిన్ని

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 24,ప్రభాతవార్త:** స్వచ్ఛ నగరంగా విజయవాడ ఎప్పుడు ముందుండాలని ఎంపి కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. శనివారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కార్పొరేషన్ ఇంఛార్జి కమీషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ అధ్వర ంయలో ఎలక్ట్రిసిటీ కాలనీ,పటమటలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేశినేని శివనాథ్,తూర్పు నియోజక వర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ విజయవాడను ఎల్లప్పుడూ స్వచ్ఛ నగరంగా ఉంచడం ప్రతి ఒక్కరి భాధ్యతని సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించడం వలన ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన కల్గడమే కాకుండా వారి దినచర్యలో ఒక భాగమైపోయిందన్నారు. విజయవాడ నగరాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకరిస్తుందని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటుందన్నారు.ఎంఎల్ఏ గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ అధ్వర్యంలో జరుగుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ స్వచ్ఛతపై భాధ్యతగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఇంటి వద్దనే వ్యర్థాలను విభజించి, పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని, ఇంటింటి వ్యర్థాల సేకరణ జరిగేటప్పుడు ఇటువంటి వ్యర్థాలు ఇస్తే వ్యర్థాల నుండి



సంపద సృష్టించవచ్చన్నారు. ఇంఛార్జి కమీషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల జీరో గ్యాప్ శానిటేషన్ అంశంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోటు లేకుండా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పరిశుభ్రమైన వాతావరణం కల్పిస్తున్నామన్నారు. అనంతరం స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన స్టాల్స్‌ను సందర్శించారు. అందులో భాగంగా పర్యావరణహితమైన వస్తువులను వాడాలని,ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం,దానికి ప్రత్యామ్నాయంగా పర్యావరణహితమైన గుడ్డ సంచులను వాడాలని అవగాహన కల్పించే స్టాల్స్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జోనల్ కమీషనర్ కె.షమ్మీ అందరితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఎంఎల్ఏ గద్దె స్వచ్ఛత ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. నగరపాలక సంస్థ సిబ్బంది,స్వచ్ఛంధ, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక 2రూ ర్యాలీలో పాల్గొని స్వచ్ఛత నినాదాలు పలుకుతూ పరిసర ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ కార్పొరేటర్ ముమ్మినేని వెంకట ప్రసాద్,శాలివాహన కుమ్మరి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పేరేపి ఈశ్వర్,చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు ,ప్రాజెక్ట్ ఆఫీసర్(యుసిడి)పి. వెంకటనారాయణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలనాయక్,బయోలజిస్ట్ వి.కామేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్,స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్,సిబ్బంది పాల్గొన్నారు.

# విజ్ఞాన కేంద్రంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ

**వత్సవాయి, జనవరి 24, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వత్సవాయిలో బొగ్గవరపు వెంకటేశ్వర్లు విజ్ఞాన కేంద్రంలో మహిళలకు ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని మాజీమంత్రి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నెట్టెం రఘురాం మాట్లాడుతూ సామాజిక స్పృహతో సమాజంలో వివిధ వర్గాల ప్రజల అభ్యున్నతి కొరకు దాతల సహకారంతో ఈ గ్రామంలో అన్ని హంగులతో ఒక విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. గ్రామంలో బొగ్గవరపు వెంకటేశ్వర్లు ఒక స్ఫూర్తిదాయకమైన వ్యక్తిని ఆయనను స్మరించుకుంటూ ఆయన పేరుతో ఏర్పాటు చేసిన ఈ విజ్ఞాన కేంద్రంలో పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషించదగ్గ పరిణామమని తెలిపారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య మాట్లాడుతూ ఇలాంటి విజ్ఞాన కేంద్రాలు పలు గ్రామాల్లో నిర్మించి తగు సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు తమ సహాయము ఉంటుందన్నారు. ఈ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రానికి కావలసిన కుట్టు మిషన్లను వత్సవాయి మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కళ్యాణ కోటేశ్వరరావు అందజేశారు. ఈ సభలో గ్రామానికి చెందిన చిట్టూరి.జనార్ధన్‌రావు విజ్ఞాన కేంద్రంలో కావలసిన గ్రంథాలయానికి రెండు లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఈ సభలో విజ్ఞాన కేంద్ర అధ్యక్షులు చిరుమామిళ్ల. హనుమం తరావు, కమిటీ సభ్యులు బొగ్గవరపు రాజ, మండేపూడి. చంద్రశేఖర్, తమ్మినేని రమేష్, రాము, చేతన ఫౌండేషన్ ప్రతినిధి రమణి, కుట్టు మిషన్ ల దాత కళ్యాణం. కోటేశ్వరావు, గ్రంథాలయ దాత చిట్టూరి. జనార్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# మరాఠా సమాజ సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తాం

## బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత

**విజయవాడ, జనవరి 24, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నివసిస్తున్న మరాఠా సమాజానికి సంబంధించిన రిజర్వేషన్, కుల ఏకీకరణ, సెంట్రల్ ఓబీసీ గుర్తింపు అంశాలను పరిష్కరించేందుకు తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని రాష్ట్ర బీసీ సంక్షేమ, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమ, హ్యాండ్‌లూమ్స్ టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి ఎస్ సవిత స్పష్టం చేశారు. మరాఠా రాష్ట్ర సంఘం ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలసి, రాష్ట్రంలో మరాఠా సమాజం ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఆ క్రమంలో సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు మరాఠ వెంకట్ సోమాజీ మరాఠ సమాజ సమస్యలను మంత్రికి వివరించారు. ఈ అంశాలపై స్పందించిన మంత్రి ఎస్ సవిత, మరాఠ సమాజానికి సంబంధించిన రిజర్వేషన్, సెంట్రల్ ఓబీసీ అంశాలను సీరియస్‌గా పరిశీలిస్తామని అన్నారు. సంబంధిత అధికారులతో చర్చించి, న్యాయమైన పరిష్కారం దిశగా అవసరమైన చర్యల విషయంలో తన సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఆ



క్రమంలో సంఘం ఆంధ్రప్రదేశ్ నాయకులు మంత్రిని ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటం, దక్షిణ భారతంలో మరాఠాల చరిత్రపై పుస్తకాన్నిఅందజేసి ఘనంగా సత్కరించారు.

# ముగిసిన అంతర్గత జలమార్గాల వృద్ధి 3వ సమావేశం

**అమరావతి, జనవరి 24, ప్రభాతవార్త :** భారతదేశ అంతర్గత జల రవాణా నెట్‌వర్క్‌ను విస్తరించడం, ప్రధాన మౌలిక సదుపాయాల పెట్టుబడులను ఆమోదించడం మరియు దేశం యొక్క పూర్తి ఆర్థిక సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడానికి కేంద్రం, రాష్ట్ర సమన్వయాన్ని బలోపేతం చేయడం వంటి సమగ్ర రోడ్‌మ్యాప్‌తో అంతర్గత జలమార్గాల అభివృద్ధి మండలి (ఐడబ్ల్యూడీసీ 3.0) మూడవ సమావేశంముగిసిందని ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐడబ్ల్యూఏఐ) ఛైర్మన్ సునీల్ పలివాల్ తెలిపారు. కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ అధ్యక్షతన, రోజంతా జరిగిన ఈ సమావేశానికి హిమాచల్ ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి ముఖేష్ అగ్నిహోత్రితో పలు రాష్ట్రాలకు చెందిన మంత్రులు, వివిధ శాఖల అధికారులు కూడా హాజరయ్యారన్నారు.

# క్లాస్ రూమ్ ఇంగ్లీష్ పుస్తకాల పంపిణీ

**గంపలగూడెం, జనవరి 24, ప్రభాతవార్త:** తరగతి గదిలో అవసరమైన ఇంగ్లీష్ మాట్లాడానికి వీలుగా జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు యం రాం ప్రదీప్ రూపొందించిన క్లాస్ రూమ్ ఇంగ్లీష్ పుస్తకాలను మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గంపలగూడెంలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం సందర్భంగా మండల విద్యా శాఖాధికారి పి. వి డి. ఎల్. నరసింహారావు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ పుస్తకాలని సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు బి. సైదులు, పి. ఏడుకొండలు, యం. సుధాకర్, పి. కృష్ణయ్య, యూ. టీ. ఎఫ్ నాయకులు డి. అపర్ణ, జి. కోటేశ్వరరావు, ఎన్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ,ఎస్టీ భాధితులకు న్యాయం,పరిహారం చేరేలా చర్యలు తీసుకోవాలి : బైరా రామకోటేశ్వరరావు

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 24,ప్రభాతవార్త** ఎస్సీ,ఎస్టీ వర్గాలపై జరుగుతున్న నేరాలలో పరిహారం వారి గుమ్మం వద్దకే చేరేలా ప్రాసిక్యూషన్ విభాగం భాధ్యత తీసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ బైరా రామకోటేశ్వరరావు సూచించారు. ఆయన నేతృత్వంలో శనివారం



విజయవాడ లోని డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ కార్యాలయంలో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పనితీరుపై రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీరో టాలరెన్సీ విధానాన్ని స్పష్టంగా ప్రకటించి, వారిపై జరిగే ఆఘాయిత్యాల కేసుల్లో భాధితులకు న్యాయం అందించడంలో ప్రాసిక్యూషన్ విభాగం తన ధృఢమైన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ,ఇటువంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠిన శిక్షలు తప్పవన్న విషయం ప్రజల్లోకి బలంగా వెళ్ళేలా ప్రాసిక్యూషన్,దర్యాప్తు అధికారులు పూర్తి సమన్వయంతో అత్యున్నత భాధ్యతతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.భాధితులకు న్యాయం, గౌరవ పరిరక్షణ,పరిహారం సకాలంలో అందేలా ప్రతి కేసును అత్యున్నత ప్రాధాన్యతతో ముందుకు తీసుకెళ్ళాలని ఆయన ఆదేశించారు. సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రాసిక్యూషన్ పాత్ర కేవలం కేసులు వాదించడానికే పరిమితం కాదని భాధితులకు గౌరవంతో కూడిన నిజమైన న్యాయం అందించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. నేరస్థులకు కఠిన శిక్షలు విధించడం ద్వారా సమాజానికి బలమైన నిరోధక సందేశం వెళ్తుందని,అదే సమయంలో భాధితుల్లో విశ్వాసం, ఆత్మస్థైర్యం,గౌరవం పునరుద్ధరించబడతాయని తెలిపారు. ఎస్సీ,ఎస్టీలపై నేరాలకు కఠిన శిక్షలు తప్పవన్న విషయం ప్రజల్లోకి స్పష్టంగా వెళ్ళేలా,ఇటువంటి నేరాలు సహించబోమన్న బలమైన సందేశం పంపేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఛార్జిషీటు దాఖలు నుండి కేసు ముగిసే వరకూ ప్రాసిక్యూటర్లు,దర్యాప్తు అధికారులు పూర్తి సమన్వయంతో పని చేయాలని, కేసు సిద్ధం,సాక్ష్యాల విశ్లేషణ,కోర్టు వ్యూహంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. నేర నిర్ధారణ జరగని ప్రతి కేసు భాధితులకు తీవ్రమైన మానసిక వేదనకు కారణమవుతుందని పేర్కొన్నారు. అటువంటి ప్రతి కేసును తప్పని సరిగా సమీక్షించి,అవసరమైన సందర్భాల్లో అప్పీలును దాఖలు చేయాలని సూచించారు. ఈ విషయంలో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లపై అధిన నైతిక భాధ్యత ఉందని స్పష్టం చేశారు. న్యాయం నేర నిర్ధారణతో ముగియదని ఆయన స్పష్ట చేశారు. భాధితులకు సమయానికి తగిన పరిహారం తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పరిహారం ప్రభుత్వ పథకాల ద్వారా, చట్టం అనుమతించిన మేరకు నేరస్థుల ఆర్థిక స్థితిగతిని పరిగణనలోకి తీసుకొని వారి నుండి కూడా సాధించాలన్నారు. భాధితుల హక్కులు,గౌరవాన్ని క్రిమినల్ ప్రక్రియ మొత్తం కాపాడటం ప్రాసిక్యూటర్లు,దర్యాప్తు అధికారుల సామాజిక,నైతిక భాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఒకసారి ఛార్జిషీటు దాఖలైన తర్వాత ప్రతి కేసులో నేర నిర్ధారణ,పరిహారం దిశగా నైతిక భాధ్యతతో ముందుకు తీసుకెళ్ళాలని,భాధితుల భాధ,వేదన,వారి జీవన వాస్తవాలను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. ఎస్సీ,ఎస్టీ చట్టం కింద ప్రాసిక్యూషన్ కేవలం న్యాయం నైపుణ్యంతోనే కాకుండా సానుభూతి, సున్నితత్వం,రాజ్యాంగ చైతన్యంతో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. అప్పుడే న్యాయాన్ని భాధితులు నిజంగా అనుభూతి చెందగలుగుతారని అది కేవలం కోర్టు ఆదేశాల్లో మాత్రమే పరిమితం కాకూడదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల ప్రాసిక్యూషన్స్ డిప్యూటీ డైరెక్టర్లు,సీనియర్ పోలీసు అధికారులు,సామాజిక సంక్షేమ శాఖ అధికారులు,స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు,ప్రాసిక్యూషన్స్ జాయింట్ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్, ఎం.విజయ,సామాజిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రంగలక్ష్మీదేవి,సిఐడి అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పివిపి మాల్ రోడ్ విస్తరణలో అభిప్రాయాలు తెల్పండి : ఏసిపి మోహన్‌బాబు

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 24,ప్రభాతవార్త:** పివిపి మాల్ రోడ్ విస్తరణలో అభిప్రాయాలు తెలపమని ఎసిపి మోహన్‌బాబు అన్నారు. చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్‌రత్నకుమార్ ఆదేశాల మేరకు ఆయన రోడ్డు విస్తరణలో ప్రభావం అయ్యే నిర్మాణాల యజమానులతో నగరపాలక సంస్థ జోనల్-3 కార్యాలయంలో సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పివిపి మాల్ రోడ్డు మాస్టర్ ప్లాన్ ప్రకారం 60 అడుగులు ఉందని, ప్రస్తుతం ఆ రోడ్డు 50 నుండి 55 అడుగులు ఉందని,మాస్టర్ ప్లాన్ ప్రకారం 60 అడుగుల అలైన్మెంట్ చేయగా ఆ రోడ్లో ఉన్న 50 నిర్మాణాలు ప్రభావితం అవుతున్నాయని తెలిపారు. కావున భవన యజమానులు తమ అభిప్రాయాలను తెలుపమని అడిగారు. వారు



అభిప్రాయాలను తెలుపగా ఉన్నత అధికారులతో చర్చించి తదుపరి చర్యలు తీసుకుంటారని తెలిపారు.

# గడ్డి కృష్ణారెడ్డి, రోజారాణి దంపతుల ఆధ్వర్యంలో మంత్రి లోకేష్ పుట్టిన రోజు వేడుకలు

**ఎ కొండూరు, జనవరి 24, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్య ఐటిశాఖ మంత్రి యువనేత నారా లోకేష్ బాబు బర్త్‌డే సెలబ్రేషన్స్‌ను ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సీనియర్ లీడర్ గడ్డి పౌరుషాన్ని నవ్యాంధ్రప్రదేశ్ రాజధానిలో మోతమోగించి తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి తెచ్చిన యువగళం నేత నారా లోకేష్‌బాబు, నారా భువనమ్మల సాహసం తెలుగుజాతి మరువలేని రాజవికాస ఘట్టమని తెలిపారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి రోజారాణి దంపతులతో



కృష్ణారెడ్డి, రోజారాణి దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ శ్రేణులు నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత వైసిపి విధ్వంసక అరాచక పాలన నుండి తెలుగు జాతిని విముక్తి కల్పించడం కోసం సార్వత్రిక ఎన్నికల ముందు నారా లోకేష్‌బాబు యువగళం పాదయాత్ర నారా భువనేశ్వరి నిజం గెలవాలి పాతయాత్రల ద్వారా తెలుగు జాతి పాటు గ్రామ టిడిపి అధ్యక్షుడు ఒంటేరు రామారావు, కొప్పుల లక్ష్మీ నారాయణ, అలవాల సత్యనారాయణ, తుళ్లూరు వెంకటేశ్వరరావు, పంచి చెన్నారావు, కొప్పెర భాస్కరరావు, మల్లాది కుటుంబరావు, దాసరి నాని, షేక్ దుర్గారావు, పందిళ్ల మారయ్య, పార్టీలో వివిధ హోదాల్లో ఉన్న సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కటింగ్ చేసి, లోకేష్‌బాబుకు బర్త్‌డే శుభాకాంక్షలు తెలిపారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతులు

**వత్సవాయి, జనవరి 24, ప్రభాతవార్త :** వత్సవాయిలో వున్న బొగ్గవరపు వెంకటేశ్వర్లు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో



ముఖ్య అతిథులుగా చేతన ఫౌండేషన్ చైర్మన్ వెనిగళ్ల రవి, రేణుక దంపతులు పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో విజ్ఞాన కేంద్ర అధ్యక్షులు చిరుమామిళ్ళ హనుమంతరావు,కమిటీ సభ్యులు బొగ్గవరపు రాజ, మండేపడి చంద్రశేఖర్, రాము, చిట్టూరి జనార్ధన్, వాసిరెడ్డి నరేంద్రదేవ్, సామినేని శ్రీనివాసరావు, నరమనేని సుబ్బారావు, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క సిసి కెమేరా 100 మంది పోలీసులతో సమానం : డిసిపి కృష్ణకాంత్ పటేల్

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 24,ప్రభాతవార్త :** ఒక్క సిసి కెమేరా 100 మంది పోలీసులతో సమానమని డిసిపి కృష్ణకాంత్‌పటేల్ అన్నారు. సిపి రాజశేఖరబాబు ప్రారంభించిన సురక్షా కార్యక్రమంలో భాగంగా మాచవరం పోలీస్ స్టేషన్ పరిధి లోని ఎస్టీఆర్,వెటర్నరీ,సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలు 52 సిసి కెమేరాలను,ఫిల్మ్ కాలని 20 సిసి



కెమేరాలను,వరలక్ష్మీనగర్‌లో 8 సిసి కెమేరాలను ఆయా ఏరియాల్లోని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోలీస్ వారికి సహకరిస్తూ మొత్తం 80 సిసి కెమేరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి కెమేరాల ఏర్పాటుతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టపడుతుందని,వీటి వలన దర్యాప్తు సులభం అవుతుందన్నారు. ఈ సిసి కెమేరాలను నేరుగా పోలీస్ కంట్రోల్ రూంకు అనుసంధానించడం జరిగిందన్నారు. సిసి కెమేరాల ఏర్పాటుకు సహకరించిన కాలనీ వాసులను ఆయన అభినందించారు.

# డ్రైవర్స్ డే సందర్భంగా తిరువూరు ఆర్టీసీ ఉద్యోగులచే ర్యాలీ

**తిరువూరు, జనవరి 24, ప్రభాతవార్త :** ఏపీఎస్ఆర్టీసీ తిరువూరు డిపో ఉద్యోగులు, పోలీస్ సహకారంతో తిరువూరు బస్టాండ్ నుండి బోసు బొమ్మ సెంటర్,ఫ్యాక్టరీ సెంటర్ బైపాస్ రోడ్డు వినాయకుడి గుడి వరకు భారీ పాదయాత్రను ర్యాలీగా చేపట్టారు.రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా డ్రైవర్స్





దే'ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీలో సురక్షి త ప్రయాణంలో డ్రైవర్ సోదరుల పాత్రను గుర్తు చేసుకున్నారు.తిరువూరు ఎస్సై శాతకర్ణి,ద్విచక్ర వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని తెలిపారు.తిరువూరు డిపో మేనేజర్ ఎ.సుబ్రహ్మణ్యం డ్రైవర్స్ డే సందర్భంగా డ్రైవర్ సోదరులకు సురక్షి తముగా డ్రైవింగ్ చేయవలెనని పువ్వులు ఇచ్చి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్యారేజ్ ఇన్‌చార్జ్ జివి నాగమల్లేశ్వరరావు, ట్రాఫిక్ ఇన్‌చార్జ్ జె.బగీషా, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# లోకేష్‌బాబు యువగళం పాదయాత్ర కూటమి విజయానికి నాంది

## తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫైజాన్ వెల్లడి

**ఎ కొండూరు, జనవరి 24, ప్రభాతవార్త :** రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు జన్మదిన వేడుకలను రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్



ప్రధాన కార్యదర్శి తిరువూరు పట్టణ పార్టీ పరిశీలకుడు ఎస్‌ఎం ఫైజాన్ ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడ భవానీపురం హెచ్‌బి కాలనీ సమీపంలో సూఫీ సేవాసదన్ ట్రస్ట్ కార్యాలయం తెదేపా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైజాన్ ఎ కొండూరు మండలంలో మీడియాతో మాట్లాడుతూ యువనేత రాష్ట్ర మంత్రి లోకేష్‌బాబు సార్వత్రిక ఎన్నికల ముందు నిర్వహించిన యువగళం పాదయాత్ర ద్వారా గత వైసిపి విధ్వంసక అరాచక పాలనలో విసుగెత్తిన తెలుగు ప్రజలు వికాసం రాష్ట్రాభివృద్ధి కోసం లోకేష్‌బాబు యువగళంతో పెద్ద ఎత్తున పాల్గొని జేజేలు పలికుతూ తెదేపా కూటమికి అధికార పగ్గాలు అందించి తెలుగు ప్రజల పౌరుషాన్ని వైసిపికి రుచి చూపించి 11 సీట్లకు పరిమితం చేసి, కనీసం ప్రతిపక్ష హోదా లేకుండా చేశారని ఈ యువగళం పాదయాత్ర తెలుగు ప్రజల పౌరుషానికి ప్రతీకని ఫైజాన్ పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సూఫీ సేవా సదన్ టిడిపి పార్టీ ఆఫీస్ నిర్వహకులు ఎస్‌ఎం యజ్దాన్, ఎస్‌ఎం సల్మాన్, ఎస్‌ఎం లుక్మాన్ తదితరులు పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి లోకేష్‌బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఉజ్జీవన్ బ్యాంక్ త్రైమాసిక ఆర్ధిక ఫలితాలు

**విజయవాడ, జనవరి 24, ప్రభాతవార్త :** ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ 2025 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికానికి తమ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఉజ్జీవన్ ఎస్‌ఎఫ్‌బీ డిపాజిట్లు త్రైమాసిక ప్రాతిపదికన 7.7 శాతం, వార్షిక ప్రాతిపదికన 22.4 శాతం వృద్ధి చెంది రూ.42,223 కోట్లకు చేరాయి. 2025 డిసెంబర్ నాటికి క్రెడిట్‌డిపాజిట్ నిష్పత్తి 88 శాతంగా ఉంది. నాణ్యమైన కొత్త కస్టమర్లను సమకూర్చుకోవడంపై స్పష్టమైన ఫోకస్ మరియు ప్రస్తుత బ్యాంకు కస్టమర్లతో మరింతగా మమేకమయ్యేందుకు తోడ్పడే ప్రత్యేక మాధ్యమాల దన్నుతో వరుసగా 2 త్రైమాసికాల్లో సీఏఎస్ఏ శాతం 27 పైగా నమోదైంది. ఎఫ్వై 26 ప్రథమార్ధంలో డిపాజిట్ రేట్ల కోత చేపట్టినందున నిధుల సమీకరణ వ్యయాలు తక్కువ స్థాయిలో కొనసాగుతున్నాయి. లిక్విడిటీ ప్రణాళికలు మెరుగ్గా ఉంటున్నాయి. వార్షిక ప్రాతిపదికన త్రైమాసికంలో సీవోఎఫ్ 49 బీపీఎస్ తగ్గి 7.08 శాతంగా ఉంది.

# జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులుగా ఎం.విజయనిర్మల

**బాపట్ల,జనవరి24,ప్రభాతవార్త:** జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులుగా ఎం.విజయనిర్మల శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఏపీ ఎస్ ఎస్ డి సి జనరల్ మేనేజర్ గా విజయవాడలో పనిచేస్తున్న ఆమెను బాపట్ల జిల్లా వ్యవసాయ శాఖ



సంయుక్త సంచాలకులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకు విజయనిర్మల జిల్లాలో బాధ్యతలు చేపట్టారు. ముందుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం ఆ శాఖ కార్యాలయ సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు.

# ప్రపంచవ్యాప్తంగా విస్తృత సేవే లక్ష్యంగా చేతన ఫౌండేషన్

**వత్సవాయి, జనవరి 24, ప్రభాతవార్త :** ప్రపంచవ్యాప్తంగా అనేక రంగాల్లో ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో 2016వ సంవత్సరంలో అమెరికా దేశంలో పోర్ట్లాండ్‌లో ఒక గ్లోబల్ ఆర్గనైజేషన్‌గా చేతన ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసినట్లు



చేతన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వెనిగళ్ళ రవి తెలిపారు. ఈ ఫౌండేషన్‌ను ఇప్పటివరకు దాదాపు 50 కోట్ల అంచనాతో ఐదు లక్షల మందికి వివిధ రంగాల్లో విస్తృత సేవ చేశామని, ఆహార కొరత, విద్య, నిరుద్యోగ కల్పన, పర్యావరణ పరిరక్షణ తదితర రంగాల్లో ఈ సంస్థ పనిచేస్తున్నట్లు తెలిపారు. ఉగాండా, నైజీరియా, అమెరికా దేశాలతో పాటు భారతదేశంలోని 15 రాష్ట్రాల్లో తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నామని, ప్రపంచవ్యాప్తంగా కరోనా సమయంలో వేలాది మందికి ఆహారం, మందులు, ఆక్సిజన్ సిలిండర్లు, లాప్‌టాప్‌లు అందించామని, తమ సంస్థకు చిన్న మొత్తం నుండి పెద్ద మొత్తం వరకు సహాయం చేసే లక్షలాది మంది దాతలున్నారని, ఈ సంస్థ వారి సహకారంతో లక్షలాదిమందికి సేవలను అందించినట్లు తెలిపారు. ఈ సంస్థ ఏర్పాటులో తమకు స్వప్రయోజనం లేదని మానవసేవయే మాధవ సేవ భావించి ప్రజల సౌభాగ్యం కొరకు నిర్వహిస్తున్నామని, తాను తెలంగాణ రాష్ట్రంలోని ఇల్లందు నియోజకవర్గంలో ఉన్న మారుమూల గ్రామమైన గందంపల్లిలో విద్యనభ్యసించానని, అమెరికాలో గత పాతిక సంవత్సరాలుగా అక్కడే స్థిరపడి ఈ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు, వచ్చే యాదాది ఈ సంస్థ ఏర్పాటు చేసి 10 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా పెద్ద ఎత్తున అన్ని రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి తగు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని, సంస్థకు సహాయ సహకారాలు అందజేస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# అంగన్వాడీ...ఆయా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

గంపలగూడెం, జనవరి 24, ప్రభాతవార్త:తిరువూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ సహాయకుల పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని సీడీపీవో కృష్ణకుమారి తెలిపారు. తిరువూరు సుగాలీ కాలనీ, గంపలగూడెం మండలం నారికింపాడు, చింతలనర్వ1, ఉమ్మడదేవరపల్లి, కొణిజెర్ల2, సత్యాలపాడు, గుళ్ళపూడి2, కొత్తపల్లి, దుందిరాలపాడు, ఏకొండూరు మండలం రేపూడి బీసీ న్యూ దీప్లానగర్, విస్సన్నపేట మండలం మారేమండ తండా, చంద్రుపట్ల, తాతకుంట్ల, నూతిపాడు, విస్సన్నపేట 1. విస్సన్నపేట2, విస్సన్నపేట3. విస్సన్నపేట హరిజనవాడ అంగన్వాడీ కేంద్రాల్లో సహాయకుల పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులై స్థానికులైన మహిళా అభ్యర్థులు ఫిబ్రవరి 5 లోపు తమ కార్యాలయంలో రెండు సెట్ల దరఖాస్తులు అన్ని ధృవపత్రాలతో కలిపి అందజేయాలని సూచించారు. వివరాలకు తమ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

# వైభవంగా శ్రీ భావనాఋషి స్వామివార్ల కళ్యాణ మహోత్సవం

**మంగళగిరి, జనవరి 24, ప్రభాతవార్త:** పాత మంగళగిరి లోని శ్రీ పద్మశాలీయ బహూత్తమ సేవా సంఘం అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ భద్రావతి సమేత శ్రీ భావనాఋషి స్వామివార్ల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తుల సందడి మధ్య శాస్త్రోక్తంగా కళ్యాణ కార్యక్రమం ఘనంగా జరిగింది. కళ్యాణోత్సవానికి అనుబంధంగా శుక్రవారం రాత్రి బోస్ బొమ్మ సెంటర్ వద్ద కూచిపూడి నృత్య ప్రదర్శనలు, మ్యూజికల్ నైట్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయగా, అవి విశేష ఆకర్షణగా నిలిచాయి.ఈ కళ్యాణ మహోత్సవంలో ఏపీ ఎం ఎస్ ఐ డి సి ఛైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొని, శ్రీ భద్రావతి సమేత శ్రీ భావనాఋషి స్వామివార్ల కళ్యాణాన్ని తిలకించి, స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా చిల్లపల్లి మాట్లాడుతూ లోక కళ్యాణం, భక్తుల శ్రేయస్సును కోరుకుంటూ నిర్వహిస్తున్న కళ్యాణ మహోత్సవాల్లో ప్రజలు పాల్గొనడం ద్వారా వాటి విశిష్టతను అవగాహన చేసుకుంటున్నారని తెలిపారు. ఈ వేడుకల ద్వారా ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలనిఆకాంక్షించారు. అలాగే చేనేత రంగం, వస్త్ర పరిశ్రమల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అందిస్తున్న చేయూత, ప్రోత్సాహకాలతో ఈ రంగాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా స్థానిక శాసనసభ్యులు లోకేష్ నేతన్నలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, తగిన చర్యలు చేపట్టడం ద్వారా ప్రభుత్వం ద్వారా చేనేత రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పద్మశాలి కుటుంబకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎంలో ఘనంగా ముగిసిన ఏఎంఆర్ నెట్ వర్క్ సమావేశం

## హాజరైన ఇండియా యూకే నిపుణులు

**మంగళగిరి, జనవరి 24, ప్రభాతవార్త :** ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో బుధవారం నుంచి ప్రారంభమై యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ ప్రత్యేక సమావేశం శనివారం సాయంత్రం రెండు దేశాల నిపుణుల మధ్య సహకారం పెంపొందించడమే సమావేశపు ప్రధాన ఉద్దేశమని సమావేశ పర్యవేక్షకులు డాక్టర్ జయశీలన్ మురుగయ్యన్ పేర్కొన్నారు. యూకే లోని లీడ్స్



ఘనంగా ముగిసింది. ఈ సమావేశానికి ఇండియాయూకే దేశాల పరిశోధనా రంగ నిపుణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కీలక సమావేశానికి ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అతిధ్యమ్ అందించింది. ఏఎంఆర్ వాడకం, వ్యాధి నిరోధకతపై పరిశోధనలు, వీటిని ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన ప్రణాళికల రూపకల్పనం కోసం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ సమావేశానికి ఇండియా, యూకే దేశాల నుంచి పరిశోధకులు, వైద్యులు, పశువైద్య రంగ నిపుణులు, ప్రజారోగ్య ప్రముఖులు హాజరయ్యారు. ఏఎంఆర్ పై ఈ యూనివర్సిటీ నుంచి డాక్టర్ సువర్ణ మిత్రా, డాక్టర్ మహుదా రాస్, బోస్ ఇనిస్టిట్యూట్ అండ్ యూనివర్సిటీ ఆఫ్ ఖుర్వాన్ నుంచి డాక్టర్ జమూర్ ఘోష్, ఎస్ఆర్ఎం ఇనిస్టిట్యూట్ నుంచి డాక్టర్ శోభనలు ప్రత్యేక ఆహ్వాని తులుగా సమావేశానికి విచ్చేశారు. అంతేకాకుండా సీఎస్ఐఆర్ (నాగ్ పూర్), ఢిల్లీ జేఎన్టీయూ, ఐఐటీ కాన్పూర్, జిందాల్ యూనివర్సిటీ, చెన్నై కెన్సర్ ఇనిస్టిట్యూట్ నుంచి నిపుణులు కూడా హాజరయ్యారని డాక్టర్ జయశీలన్ వివరించారు.శనివారం సాయంత్రం జరిగిన ముగింపు సమావేశంలో యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఆచార్య సతీష్ కుమార్ ప్రసంగించారు.

# నవ జ్యోతిర్లింగ ప్రత్యేక పర్యాటక రైలు

**విజయవాడ, జనవరి 24, ప్రభాతవార్త :** ఇండియన్ రైల్వేస్ భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు సౌత్ స్టార్ రైల్ దేశంలో అగ్రశ్రేణి టూరిస్ట్ రైలు ఆపరేటర్ టూర్ టైమ్స్ మహ శివరాత్రి సందర్భంగా నవ జ్యోతిర్లింగ ప్రత్యేక పర్యాటక రైలు ఫిబ్రవరి 6 నుండి 18 వరకు (13 రోజులు యాత్ర) కొనసాగుతుందని మేనేజింగ్ డైరెక్టర్ విఘ్నేష్.జి తెలిపారు. ప్రధానంగా జ్యోతిర్లింగ ప్రదేశాలు అయిన మధ్యప్రదేశ్‌లో ఓంకారేశ్వర్, మహాకాళేశ్వర్ గుజరాత్‌లో సోమనాథ్, మహారాష్ట్రలో త్రయంబకేశ్వర్ భీమశంకర్ ఘృష్ణేశ్వర్ మహారాష్ట్ర ఔంధ నాగనాథ్ వర్లి బైద్యనాథ్. ఆంధ్రప్రదేశ్లో మల్లికార్జున స్వామి ఆలయాలు సందర్శిస్తారు. ఈ రైలులో దారి పొడువునా యాత్ర విశేషాలను వివరించేందుకు గైడ్, సిస్టమ్స్, సిసిటివి కెమెరాలు, కోచ్ సెక్యూరిటీ, టూర్ మేనేజర్లు, ట్రావెల్ ఇన్సూరెన్స్, వసతి, సందర్శన, రవాణా, మూడు పూటల దక్షి ణ భారత భోజనం సహా వివిధ రకాల సౌకర్యాలను కలిగి ఉంది. డబ్లుడబ్లుడబ్లు.టూర్‌టైమ్స్.ఇన్ ద్వారా అన్లైన్లో బుక్ చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు.

# అమేజాన్ గణతంత్ర దినోత్సవ వారాంతం వేడుక చేయండి

**విజయవాడ, జనవరి 24, ప్రభాతవార్త :** దీర్ఘకాలం వారాంతం సమీపిస్తున్న నేపథ్యంలో ఇంట్లో అయినా లేదా ప్రయాణిస్తున్నప్పుడు కూడా మీ ప్రణాళికలను అమలు చేయడానికి అమేజాన్ గ్రోసరీ ఆలోచనాత్మక ఎంపిక నుండి నిత్యావసరాల్లో విస్తరించిన తాజా ఉత్పత్తి బేబీ కేర్, పెట్ కేర్, గోర్మెట్ కిరాణా సరుకులు మరియు ఆరోగ్యం పర్సనల్ కేర్‌లలో ప్రత్యేకమైన ఆఫరింగ్స్‌లో కొనుగోలుదారులు హర్టీస్, పాంపర్స్, ఫిలిప్స్ అవెంట్, డ్రూల్స్, నిజా, ట్రూ ఎలిమెంట్స్, హప్పిలో ఇంకా ఎన్నో విస్తృత శ్రేణి బ్రాండ్స్‌ను అన్వేషించవచ్చు.

# ప్రణాళికాబద్ధంగా విద్యా బోధన జరగాలి

**కొల్లిపర, జనవరి 24, ప్రభాతవార్త:** ప్రణాళికా బద్ధంగా విద్యార్థులకు విద్యను బోధించాలని సర్వశిక్షా అభియాన్ ఎఎంవో రమ్య అన్నారు.శనివారం కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల క్లస్టర్ సమావేశాన్ని ఎఎంవో రమ్య,జిసిడివో సుజాత,ఎంఇవో ఝాన్సీలత తనిఖీ చేశారు.వార్షిక పరీక్షల నిర్వహణ,మధ్యాహ్న భోజనం,సామాజికసహకారం ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేయటం,విద్యార్థుల హాజరు శాతం తదితర అంశాలపై సమీక్షించారు.రమ్య మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన జిఎఫ్ఎల్ఎన్ యాక్షన్ ప్లాన్‌ను ఉపాధ్యాయులు విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సౌజన్య,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,సిఆర్‌పిలు పాల్గొన్నారు.

# 2025 విజయవాడ స్విగ్గీ ఆర్డర్లు

**అమరావతి, జనవరి 24, ప్రభాతవార్త :** చాకొలెట్ కేక్ మరియు ఆప్రికాట్ కేక్‌లు 2025లో అత్యంతగా ఆర్డర్ చేయబడిన డిజర్ట్స్, 99 స్టోర్‌లో, చికెన్ బిర్యానీ అత్యంతగా ఆర్డర్ చేయబడిన వంటకంగా నిలవగా, వెజ్ దోశ, ఇడ్లీ వెజ్ బర్గర్‌లు కూడా కస్టమర్లు అభిమానించిన వంటకాల్లో భాగంగా ఉన్నాయి. విజయవాడ జంక్షన్‌లో ఫుడ్ ఆన్ ట్రైన్ ద్వారా చేసే ఆర్డర్లు కూడా 2025లో భారీగా 233 శాతం పెరిగాయి. దేశంలో అత్యధిక సంఖ్యలో ఉన్న ఆర్డర్లుగా ప్రతి భోజనం సాహసవంతమైన, ఆకర్షణీయమైన మసాలాలతో వైభవోపేతమైన బిర్యానీ నుండి సాధారణ ఇడ్లీల వరకు, నగరంలో ఆహార పరిస్థితి ప్రామాణికత మరియు వారసత్వంలో నైపుణ్యవంతంగా ఉంది.

# రుస్తుంబాబు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**గుంటూరు విద్య జనవరి 24 ప్రభాతవార్త :** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక 39వ డివిజన్ పరిధిలో టిడిపి మైనారిటీ నేత షేక్ రుస్తుం బాబు ఆధ్వర్యంలో సుదర్శన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించి రోగులను పరీక్షించారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను, కళ్ళజోళ్లను రుస్తుం బాబు చేతుల మీదగా అందజేశారు.డివిజన్ టిడిపి అధ్యక్షుడు,క్లస్టర్ ఇన్చార్జీలు,టిడిపి అభిమానులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా హజరత్ ఇమామె హుస్సేన్ జష్నే విలాదత్ ఖాదర్ వలీ బాబా జెండా గంధమహోత్సవం

**ఎ కొండూరు, జనవరి 24, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్‌లో అలుపెరుగని అన్నదాత నఖీబుల్ ఔలియా హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బొగ్దాది బాబా వారి దివ్య ఆశీస్సులతో బాబా ఆధ్యాత్మిక వారసుడు పీఠాధిపతి మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా ఆలెనబీ అవులాదె అలా జిగర్ జోషే బతూల్ హుజూర్ హజరత్ సయ్యద్ సర్కార్ ఇమామె హుస్సేన్ అలైహి సలాం జష్నె విలాదత్ విజయనగరం హజరత్ ఖాదర్‌వలీ బాబా మహాత్ముల జెండా గంధ మహోత్సవాన్ని పురస్కరించుకుని మహాదివ్య అన్న సమారాధన కేక్ కటింగ్ కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ఆనందోత్సాహాలతో సాంప్రదాయబద్ధంగా ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో భారతదేశం నలుమూలల నుండి ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి కులమతాల కతీతంగా బాబా వారి భక్తులు పాల్గొని బాబా వారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో జాఫర్ సాదిక్, బొగ్దాది తాజ్ ఖాదర్ బాబు, ఖాదర్ షా మదని తదితరులు పాల్గొన్నారు.

